క్లుప్తంగా

కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

సింగరాయకొండ: కుష్టు వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చైతన్యకృష్ణ సూచించారు. మండలంలో గురువారం ఆరోగ్య సిబ్బంది కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. శరీరంపై రాగి రంగు మచ్చలున్నా, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోతున్నా సకాలంలో చికిత్స చేయించుకుంటే వ్యాధి నుంచి బయటపడవచ్చని ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌అలీ సూచించారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మర్రిపూడి: నూతన సంవత్సర 2024 గీతాంజలి స్కూల్ క్యాలెండర్‌ను ఎంపీపీ వాకా వెంకటరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి క్యాలెండర్‌తోపాటు డైరీలు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యాలయంలో సర్పంచ్ కె.భాస్కర్, కోఆప్షన్ సభ్యులు కోండ్రు ఇజ్రాయిల్, ప్రిన్స్‌పాల్ పి.ఆంజనేయులు, ఏఓ ఎస్‌కే ఖాశింపీరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవస్థానానికి శంకుస్థాపన నేడు

కందుకూరు రూరల్: మండలంలోని మాచవరం గ్రామం ఐయ్యలరెడ్డి దేవస్థానం శంకుస్థాపన మహోత్సవం శుక్రవారం ఉదయం 8.37 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరవుతారని భక్తులు పాల్గొనాలని కోరారు.

నేడు మాలకొండ హుండీ లెక్కింపు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం 13 వారాల హుండీ లెక్కింపు శుక్రవారం జరగనున్నట్లు ఆలయ ఈఓ కేబీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి కొండపై ఉన్న కల్యాణ మండపంలో 32 హుండీలు నిండి నందున ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో లెక్కిస్తామని తెలిపారు.

దుస్తులు పంపిణీ చేసిన షైన్ ఫౌండేషన్

కందుకూరు: స్థానిక షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ప్రెసిడెంట్ రహీం మాట్లాడుతూ గత మూడేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. షైన్ ఫౌండేషన్ ప్రతినిధులు నయీమ్ బాషా, వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, కరిముల్లా, డాక్టర్ రాయ్ పాల్గొన్నారు.

మహిళా మేట్లకు శిక్షణ

కందుకూరు రూరల్: మండలంలోని జాతీయ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న మహిళా మేట్లకు సీఎల్ఆర్‌సీలో గురువారం శిక్షణ నిర్వహించారు. ఏపీడీఓ సంజీవరావు మాట్లాడుతూ ఉపాధి పనులు చేయించడంలో మేట్ల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. ఏపీఓ సుజాత మాట్లాడుతూ డిమాండ్, పనులు కేటాయింపు, ప్రతి రోజూ మస్టర్ రోల్ కాల్ చేయాల్సి ఉంటుందన్నారు.

గుడ్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని అన్ని గ్రామాల్లో జరగబోవు ఉపాధి హామీ పనులపై మహిళా మేట్లుకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీబీసీఎల్ఆర్సీ ఏపీడీ బాబురావు మాట్లాడుతూ మహిళా మేట్లదే కీలక పాత్ర అన్నారు. ఏపీఓ అబ్దుల్లా, ఈసీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేత



శాంతకుమారికి ట్రై సైకిల్ అందజేస్తున్న శీలం రాము

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శీలం రాము తన స్నేహితులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన స్నేహ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓ దివ్యాంగురాలికి తన సొంత నిధులతో ట్రై సైకిల్‌ను గురువారం రాత్రి తన కార్యాలయం వద్ద అందజేశారు. మండల కేంద్రంలోని తుఫాన్ నగర్‌లో నివసిస్తున్న దివ్యాంగురాలు ఇత్తడి శాంతకుమారికి సుమారు రూ.12 వేల విలువైన ట్రై సైకిల్‌ను అందజేసినట్లు శీలం రాము తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సీవీఆర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చిగురుపాటి రాజేష్, చుక్కా కిరణ్‌కుమార్, కె.హనుమంతరావు, సుదర్శి వెంకట్రావు, అల్లా, మురళి, సురేష్, శ్రీనివాసులరెడ్డి, చినకత్తుల వెంకటేష్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

కందుకూరు: ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు, పరపతి సహకార సంఘం –2024 డైరీలను డిపో మేనేజర్ కె.పెద్దన్నశెట్టి చేతులు మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఉద్యోగులకు డీఎం డైరీలను పంపిణీ చేశారు. డిపో సీసీఎస్ నల్లూరి సుబ్బారావు, ఎంఎస్ఎస్.రాజు, డిపో సూపరింటెండెంట్ మూర్తి, ఏఎం (ఈ) రాజ్యలక్ష్మి, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

- ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, యువత
- పర్యవేక్షించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



కనిగిరిలో ఉత్సాహంగా జరుగుతున్న క్రీడా పోటీలు



పెదపవనిలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



ఉలవపాడులో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ చెంచమ్మ



మర్రిపూడిలో కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



వలేటివారిపాలెం: క్రీడకారులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్ సుందరమ్మ

సింగరాయకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు కొండపి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా.. ఉల్లాసంగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను అధికారులు, పీడీలు, పీఈటీలు పర్యవేక్షించారు.

కొండపి(సింగరాయకొండ): క్రీడల వల్ల యువకుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, మానసికంగా దృఢంగా తయారవుతారని ఎంఈఓ–2 పి.రామారావు పేర్కొన్నారు. కొండపి మండలంలోని పెట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆడుదాం–ఆంధ్ర ఆటల పోటీలను పర్యవేక్షించారు.

మర్రిపూడి: శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కబడ్డీ పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.భాస్కర్, కోఆప్షన్ సభ్యులు, రావులపల్లి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, నాయక్ పాల్గొన్నారు.

జరుగుమల్లి: క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. మండలంలోని చింతలపాలెంలో ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు.. వావిలేటిపాడు, దావగూడూరు, చిరికూరపాడు , నర్సింగోలు, రామచంద్రాపురం గ్రామాల్లో పోటీలను పర్యవేక్షించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీ పడి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

ఉలవపాడు: మండల పరిధిలో అడుదాం ఆంధ్ర క్రీడలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. గురువారం నాడు మండల పరిధిలోని ఉలవపాడు, చాకిచర్ల, కరేడు, పెదపట్టపుపాలెం, భీమవరం ఆటస్థలాల్లో వాలీబాల్, క్రికెట్ పోటీలు జరిగాయి. ఎంపీడీఓ చెంచమ్మ, ఎంఈఓ ప్రసాదరావు, సర్పంచ్ నాగలక్ష్మి క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించి అనంతరం పోటీలు జరిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడలు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు.

వలేటివారిపాలెం: మండల కేంద్రమైన వలేటివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చుండి మోడల్ స్కూల్ ఆవరణలో పోకూరు, శాఖవరంలో పోటీలు జరిగాయి. ఆయా పాఠశాల పీఈడీలు ఐజాక్, మల్లికార్జనరావు, సునీత పర్యవేక్షణలో గురువారం తలపడినట్లు ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ తెలిపారు. తహసీల్దార్ సుందరమ్మ, ఎంఈఓలు రవికుమార్, మల్లికార్జున్‌రావు, ఈఓఆర్‌డీ సుమంత్, ఆయా గ్రామ సర్పంచ్‌లు సతీష్, డేగ వెంకటేశ్వర్లు, చెన్నిబోయిన ఓబులు కొండయ్య, యాళ్ల సుబ్బరాజ్యం, పఠై కనకరత్నం , పంచాయతీ కార్యదర్శులు అనిల్, స్వాతి, అబ్దుల్ బరీ, సురేష్ బాబు పర్యవేక్షణలో జరిగాయి.

లింగసముద్రం: ఆడుదాం ఆంధ్ర పోటీల్లో క్రీడాకారులు సత్తాచాటాలని ఎంపీడీఓ శేషుబాబు అన్నారు. పెదపవని, లింగసముద్రం, మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంపాలవారిపాలెం కేజీబీవీ పాఠశాల, యర్రారెడ్డిపాలెం ఎంపీయూపీ పాఠశాలలో సాగాయి. పెదపవనిలో కబడ్డీ క్రీడాకారులను ఎంపీడీఓ పరిచయం చేసుకున్నారు. తహసీల్దార్ టి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పీడీలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. 14 సచివాలయ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలల్లో క్రీడాకారులు పోటీలో తలపడుతున్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్రీడలో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవీ కృష్ణారావు, ఎంఈఓలు ఎస్.రమణయ్య, జి.పెద్దిరాజు, కార్యదర్శులు, వీఆర్వోలు క్రీడల నిర్వహణను పరిశీలించారు. క్రీడాకారులకు భోజన వసతి, తాగునీటి వసతి ఏర్పాటు చేశారు.

వెలిగండ్ల: యువత క్రీడల్లో రాణించాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రలో భాగంగా మహిళా క్రికెట్ పోటీలను ఎంపీడీఓ టి.సుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి.సుకుమార్ మాట్లాడుతూ 16–45 ఏళ్ల లోపుయువతీ యువకులకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందచేస్తారన్నారు. ఎంపీడీఓ సుకుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకొని, బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు.

కనిగిరి రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం–ఆంధ్ర క్రీడలు కనిగిరి పట్టణంతోపాటు, రూరల్ గ్రామాల్లో అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో సాగుతున్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ లోని పలు సచివాలయ పరిధిలో జరుగుతున్న వివిధ రకాల క్రీడల్లో యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 12 రకాల క్రీడలు జరిగినట్లు కమిషనర్ డీవీఎస్ నారాయణరావు తెలిపారు. అలాగే మండలంలోని పలు సచివాలయాల్లో జరిగిన క్రీడా పోటీలు ఎంతో ఆసక్తికరంగా సాగాయి. 15 సచివాలయాల్లో 44 ఆటలు జరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ఏరువారిపల్లిలో జరిగిన క్రీడలను ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ స్థాయిలోని క్రీడా కారుల ప్రతిభను, నైపుణ్యతను వెలికి తీయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. సచివాలయ స్థాయి నుంచే రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించి, బహుమతులు ఇస్తామని వెల్లడించారు.



హెచ్ఎంపాడులో బ్యాడ్మింటన్ పోటీలు



వెలిగండ్లలో విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు



నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు



మర్రిపూడిలో హైస్కూల్ మైదానంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



చింతలపాలెంలో క్రికెట్ పోటీలను తిలకిస్తున్న ఎంపీడీఓ జలజాక్షి

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్




సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

సీఎస్‌పురం(పామూరు): అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు సచివాలయ పరిదిలోని కొండబోయినపల్లి, కొండ్రాజుపల్లి, రంగనాయునిపల్లి గ్రామాల్లో గురువారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ హయాంలో ప్రభుత్వ లబ్ధి వివరాలను వివరించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికితేగా వెంటనే సచివాలయ సిబ్బంది, వలంటీర్లను పిలిపించి సమస్యలను త్వరితగతిన పరిష్కంచాలని ఆదేశించారు. మీ ప్రాంతంలో ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని, కాలనీలు మంజూరయ్యాయా, కట్టుకుంటున్నారా, బిల్లులు వచ్చాయా అని వివరాలు అడుగుతూ గడప గడపలో ప్రజలతో మమేకమయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అంకితభావంతో పనిచేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవడంతో పాటు అధికారులు కూడా ప్రజా మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో కొండబోయినపల్లి, కొండ్రాజుపల్లి, రంగనాయునిపల్లి గ్రామాల్లో పండుగలా సాగింది. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, బైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, ఉప్పలపాడు సర్పంచ్ యంబడి ప్రవీణ్‌కుమార్, పుల్లగూరపల్లి సర్పంచ్ యం.భానుతేజ, ఏయంసీ డైరెక్టర్ కే.రమణారెడ్డి, ఎస్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దేవకిమర్రిలో 'బకాసుర' చిత్రం షూటింగ్



కెమెరా ఆన్ చేస్తున్న పిన్నంరాజు మల్లికార్జున, నాయకులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని బోయ మడుగుల గ్రామ పంచాయతీ దేవకిమర్రి అటవీ ప్రాంతంలో గురువారం బకాసుర చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. తాన్విఆర్ట్స్, కల్పనా క్రియేషన్స్ బ్యానర్లపై నిర్మాతలు తమ్మిశెట్టి లక్ష్మి, పిన్నంరాజు కల్పనలు దర్శకుడు తమ్మిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో షేర్ శివన్, పల్లవి రాథోడ్‌లు హీరో హీరోయిన్లుగా బకాసుర చిత్రాన్ని నిర్మిస్తున్నార న్నారు. చిత్రం రాక్షసులు, దేవుళ్లకు మధ్య చెడుపై మంచి విజయం నేపథ్యంలో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. షూటింగ్‌ను వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్.బజాజ్ బుజ్జి, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, స్థానిక బోయమడుగుల సర్పంచ్ బొట్లా చిరంజీవి క్లాప్‌కొట్టి ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లూరి రవికిరణ్‌శర్మ, రాజేష్, నాగశ్రీ, శ్రీకిరణ్, రామాంజనేయులు, అజయ్, కిషోర్, బాబూరావు, స్రవంతి, వెంకట్రావు, సత్య, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం

పామూరు: ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిసి పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఇనిమెర్ల, లక్ష్మినరసాపురం గ్రామ పంచాయతీల పరిదిలో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సర్పంచ్‌లు సిద్దమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, మన్నేపల్లి విజయ్‌శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో డ్రోన్ వినియోగం, ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. ఈఓపీఆర్‌డీ కేఎల్.శ్రీనివాసరావు, ఏఓ కంచం రాధ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల రాజ్యలక్ష్మి, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండిశెట్టి వెంకట రమణయ్య, హెచ్ఈఓ యస్.బ్రహ్మానందం పాల్గొన్నారు.

నూతన విద్యావిధానంపై అవగాహన

ఉలవపాడు: ఉపాధ్యాయులు నూతన విద్యావిధానం అవగాహన చేసుకుని సరైన రీతిలో విద్యార్థులకు బోధన చేయాలని కందుకూరు డిప్యూటీ ఈఓ శ్రీనివాసరావు అన్నారు. గురువారం కరేడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు కొత్త విషయాలను వెంటనే నేర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలకు అందిస్తున్న డిజిటల్ పరికరాలను ఉపయోగించుకుని సమర్థవంతంగా బోధించాలన్నారు. ఎంఈఓ ప్రసాదరావు, రిసోర్స్ పర్సన్స్ రమేష్, జాలయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఓ

కందుకూరు: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషినరీ పనితీరు వివరించే కార్యక్రమం రెవెన్యూ అధికారులు చేపట్టారు. కార్యాలయం ఏఎస్‌ఓ బి.కృష్ణవేణి మాట్లాడుతూరాన్ను ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీల ఎన్నికల గుర్తులతోపాటు పోటీ పడుతున్న అభ్యర్థి ముఖచిత్రం వీవీ ప్యాడ్లలలో చూడవచ్చన్నారు. మాక్ పోలింగ్ నిర్వహించి ఈవీఎం పనితీరు పరిశీలించారు. వైఎస్సార్ సీపీ నాయకులు జేసీఎస్ కన్వీనర్ ముప్పవరపు కిషోర్, సచివాలయ కన్వీనర్లు రావులకొల్లు బ్రహ్మనందం, షేక్ మహబూబ్‌బాషా, పాశం కొండయ్య, నాగేశ్వరవు, రాజకీయ పార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులకు ఆధార్, బ్యాంకు సేవలు



బ్యాంకు ఖాతాలు చేసి అందిస్తున్న వైద్యాధికారి, బ్యాంకు సిబ్బంది

ఉలవపాడు: కరేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గిరిజనులకు గురువారం ఆధార్, బ్యాంకు సేవలను అందించారు. ఐటీడీఓ, కరేడు స్టేట్ బ్యాంకు సంయుక్తంగా స్థానిక పీహెచ్‌సీలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఆరోగ్యకేంద్ర పరిధిలో ఆధార్ కార్డులు లేని గర్భిణులకు ఆధార్ కార్డులు, ఆధార్ కార్డు బ్యాంకుకు లింక్ చేయడం, నూతనంగా కార్డులు చేసి ఇవ్వడం చేశారు. నూతనంగా 12 బ్యాంకు అకౌంట్లు, 13 మందికి కార్డులు చేయగా వైద్యాధికారి శ్రీనివాసరావు అందించారు. ఏపీఐఓలు సుధాకర్, జాన్, ఫీల్డ్ ఆఫీసర్ మస్తాన్, ఎంపీహెచ్ఈఓ లక్ష్మీనారాయణ, పీహెచ్‌యన్ సీతారాములు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల ఆవిష్కరణ



విగ్రహాలను ఆవిష్కరిస్తున్న వాసవీ క్లబ్ కమిటీ సభ్యులు, ఎంఈఓలు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసవీ క్లబ్స్, ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో దాతలు ఏర్పాటు చేసిన గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలను గురువారం హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఆవిష్కరించారు. ఈ విగ్రహాలను వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో దాత వెలుగూరి భాగ్యలక్ష్మి, బాదం వెంకట రమాదేవి, బాదం వెంకట సురేష్‌బాబు ఆర్థిక సాయంతో పాఠశాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాలను వాసవీ క్లబ్ సభ్యులు వెలుగూరి వెంకటచంద్రశేఖర్, ఎంఈఓ జి.పెద్దిరాజు, ఎస్.రమణయ్య, హెచ్ఎం జీవి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వాసవి క్లబ్ సభ్యులు చెక్కా రాము, నాగేంద్రప్రసాదు, సోమి శెట్టి చిరంజీవి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలు వెలికితీయాలి

వెలిగండ్ల: విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీయాలని ఎంఈఓలు, దాసుప్రసాద్, డి. రామిరెడ్డి అన్నారు. మండలంలోని కేఎస్‌పురం స్కూల్ కాంప్లెక్స్‌లో కాంప్లెక్స్ చైర్మెన్ సైకం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మొగళ్లూరు, వెలిగండ్ల, కేఎస్‌పురం కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంఈఓలు దాసుప్రసాద్, డి.రామిరెడ్డి తనిఖీ చేశారు. సిలబస్ ప్రకారం విద్యార్థుల వర్క్ బుక్‌లను ఎప్పటికప్పుడు కరెక్షన్ చేయాలి. కాంప్లెక్స్ సెక్రటరీలు షేక్ ఖాజారహంతుల్లా, జడ్ రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన చేయాలని ఎంఈఓ జగన్నాథం ప్రసాదరావు అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం పాఠశాల సముదాయ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల పూర్వ విద్యాస్థితిని గుర్తించి దానికనుగుణంగా విద్యాబోధన చేయాలని సూచించారు.